# ఎవరికి ఎవరూ... కథ

ప్రపంచంలోని జనాభా అంతా మోండా మార్కెట్ లోనే వుందేమో అన్నంత రద్దీగావుంది.!

శారదా స్టోర్స్ నుండి వస్తూ వస్తూ అక్కడే వున్న బోంబే స్వీట్ హోమ్‌లో కలాకంద్ ప్యాక్ చేయిచుకున్నాను. అదంటే వదినకు చాలా ఇష్టం.

రేపు వదిన పుట్టిన రోజు. రమ్మని మరీమరీ వుత్తరం వ్రాసింది.

బహుశా అమ్మ నాకు ఇంకేదైనా సంబంధం చూసిందేమో!? అమ్మకు నాపెళ్ళైపోతే నిశ్చింతట! నేనిప్పుడే హాయిగా వున్నానని అమ్మకు నేనెట్టా నచ్చచెప్పాలో తెలీటంలేదు.!

ఆ జనసందోహంలో నా ఆలోచన్లకు అంతరాయం కలిగిస్తూ - నన్నో వ్యక్తి తగిలి కూరగాయల సంచీ కిందపడేసుకుంది. నేను నొచ్చుకుంటూ కింద పడ్డసంచీ తీసి ఆమె చేతికిస్తూ క్షమించమని ముఖం చూశా.

అంతే! నా సంతోషానికి హద్దుల్లేవు. ఆమె నా అలువేలు పిన్ని!

"పిన్నీ" అన్నా సంభ్రమంగా.

ఆమె ముఖంపై కూడా చిరునవ్వు!పిన్నీ ఎప్పుడూ అంతే.. అదే చిరునవ్వు... అదే శాంతం!

పిన్నీని రెక్కపట్టుకుని ఆ జనారణ్యం నుండి ఫుట్ పాత్ మీదకు లాక్కొచ్చాను.

"పిన్నీ బావున్నారా? లీల బాగుందా? ఎప్పుడొచ్చారిక్కడికి" అడిగాను సంతోషంగా.

అన్నిటికీ పిన్ని చిరునవ్వే సమాధానం! నా వాగ్ధోరణి ఆపి పిన్నీని పరిశీలనగా చూశా.

చిక్కిపోయిన ఆమె శరీరం... పాతబడ్డ ఆమె చీర.. ఆమె పరిస్థితి ఎంతో దయనీయంగా వుంది. నా మనస్సే కలుక్కుమంది.

చక్కనమ్మ చిక్కినా అందమే అన్నట్లు ఆ పెద్ద పెద్ద కళ్ళూ, ఆ అందమైన నాసికా, గులాబీ రేకుల్లాంటి పెదాలపై ఆ చిరునవ్వూ. కానీ ఆమెలో బీదరకం కొట్టొచ్చినట్లు కనబడుతోంది. లీల గురించ డిగా.

"లీల బాగుందా పిన్నీ?"

"బాగుందమ్మా! మీరిక్కడ వుంటున్నారా?" అడిగింది పిన్ని.

"మీరు కాదు పిన్నీ! 'నువ్వు' అనండి. ఇక్కడ కాలేజీలో లెక్చరర్ గా పనిచేస్తున్నా. నేను పెళ్ళి చేసుకోలేదని అమ్మకు కోపంవచ్చి నా వెంట రానంద్. వంటరిగా వుంటే తెలిసి వస్తుందట."

పిన్నీ మౌనంగా నా మాటలు వింటోంది. "పిన్నీ నా మాటల్తో మిమ్మల్నిక్కడే నిలబెట్టేశా.పదండి! లీలను చూసినట్లూంటుంది, మిమ్మల్ని దిగబెట్టినట్లూ వుంటుంది. ఎక్కడ ఇల్లు?"

" వద్దు పద్మా. ఇంకోసారి వద్దువులే. లీలక్కడ్లేదు. వాళ్ళు ఖడ్గపూర్ లో వుంటున్నారు. నేనే నీ దగ్గరకు ఓసారి వస్తా, అడ్రస్సు చెప్పు" అంది చెప్పాను.

అయినా నా మనస్సు పిన్నీ దీనస్థితి మీదే వుంది. "నీచేతి కాఫీ తాగాల"ంటూ పిన్నీ వద్దంటున్నా వినకుండా రిక్షా మాట్లాడాను.

ఇంచుమించు నేనుండే ఏరియాకి దగ్గరే! సరోజనీదేవి రోడ్డు. చర్చికి కొంత దూరంలో ఓ మలుపులో యిల్లు చూపించింది.

రిక్షాదిగి, గేటుతీసి- ఆ యింటి ఔట్ హౌస్ లోకి దారితీసింది. నేనూ ఆమెవెనకాలే నడిచాను. నన్నా గేరేజ్ లాంటి ఆ రూమ్‌లో కూర్చోపెట్టి "ఇప్పుడే వస్తా పద్మా" అంటూ ఆ కూరగాయల సంచీతో ఆ బంగళాలోకి వెళ్ళిపోయింది!

ఆ గదిలో ఓ సూట్ కేసూ ఒక చిన్న వత్తుల స్టౌవ్, ఓ గ్లాసూ, కంచం బహుశా కాఫీ గిన్నె కామోసు వున్నాయ్. పిన్నీ చిన్న గ్లాసులో పాలుతెచ్చి స్టౌవ్‌ముట్టించి కాఫీ పెట్టింది.

మనస్సంతా చేదుగా వుంది: ఈవిడ- ఇక్కడ -ఈ స్థితిలో! ఆమె గురించి ఏమీ అడగలేకపోయాను. ఆమె మనస్సెంత సున్నితమో నాకు తెలుసు!

ఆమిచ్చిన కాఫీ తాగుతూ అన్నా "పిన్నీ మీ పాప లీల ఇప్పుడు ఎక్కడుంది ?"

"దానికొక కొడుకనీ వాళ్ళు ఖడ్గపూర్ లో వుంటున్నారనీ చెప్పాగా "అంది.

"పిన్నీ మీరు నాదగ్గరకొచ్చేయండి ఇప్పుడే" అడిగాను.

"మళ్ళీ వస్తాగా, అర్ధాంతరంగా నీతో వచ్చేస్తే వీళ్ళకు ఇబ్బంది కాదూ?"

" అంటే ?"

" ఇల్లు గలావిడ జబ్బుమనిషి! పిల్లలు కాలేజీలో చదువుకుంటున్నారు! వాళ్ళకు వంటా వార్పూ చేసిపెడ్తున్నా."


నాకు దుఃఖం పొంగుకొచ్చింది. తమాయించుకుంటూ అన్నా" మీరు వంట మనిషిగా వుండనవసరం లేదు. నాతో వచ్చేయండి".

"పద్మా కాస్త ఆలోచించు! వాళ్ళ కిబ్బంది కాదూ? వాళ్ళకింకో మనిషిని పెట్టుకునే అవకాశం ఇవ్వొద్దా? సరే

## నేర్పు...

-కే. లక్ష్మణ్ రావ్.

నా చుట్టూ ఛీత్కారం చిందులేస్తున్నా...
చెదిరిపోకుండా ఎలా ఉండ గల్గానబ్బా?
ఏముందీ...?
సమాజం.....
సన్నజాజి కాదు, సన్నని ముల్లు!
కనపడకుండానే గుచ్చుకుంటుంది.
నేర్పుగా తీస్తే కొద్ది నొప్పితో సరి!
బలప్రయోగం చేస్తే...
మరింత బాధపెడుతుంది!




నేనూరునుంచి తిరిగొచ్చేప్పటికి వాళ్ళకింకో ఆమెను పెట్టుకోమని చెప్తా, పద".

పిన్నీవారిస్తున్నా వినకుండా లేచి గ్రౌండ్‌లోకి వచ్చా, ఇంటిగలవారమ్మాయి వాళ్ళ స్నేహితురాలితో షటిల్ ఆడుతోంది. ఆ అమ్మాయిని పిలిచి పరిచయంచేసుకున్నా.

ఆట ఆపినందుకు ఆ అమ్మాయికి కోపం రాలేదు సరిగదా ఎంతో వినయంగా "రండి లోపలికి"! అంటూ వాళ్ళమ్మదగ్గరకు తీసుకెళ్ళి పరిచయంచేసింది.

ఆమెకు నమస్తే చెప్పి- కూర్చుంటూ అడిగాను.

"మా పిన్నిని ఆదివారం వచ్చితీసుకెళ్తాను.మీరు వంటకు ఎవరినైనా పెట్టుకోండి! ఈరోజే తీసుకెళ్ళేదాన్ని. కానీ పిన్ని ఒప్పుకోలేదు, - మీ కిబ్బందవుతుందనీ."

"ఆమె మంచితనం అట్లాంటిది!" అంది ఆవిడ నీరసంగా.

ఆమెకు మరోసారి 'నమస్తే' చెప్పి వచ్చేశా గేట్లోకి. పిన్ని అక్కడివరకూ వచ్చింది. ఆమె మనసులో ఏముందో చదివే జ్ఞానం నాకులేదు. ఆమె కళ్ళలో సన్నని నీటి పొర!

పాతజ్ఞాపకాలు త్రవ్వకుంటూ పోతే బాల్యం గుంటూరూ, బ్రాడీపేటా పిన్నీవాళ్ళ పెద్ద బంగళా, చుట్టూ పూలతోట.. ఆ వీధిలోనే మేముండే ఇల్లూ అన్నీ గుర్తొస్తున్నాయి!

అమ్మా - బామ్మా - ఆ వీధి అమ్మలక్కలంతా -పిన్నిని విమర్శించే వాళ్ళే ఆ కిరస్తానీ ఆయనతో వుందనీ!. ఆయన... రిటైర్డ్ కలెక్టర్ జోసఫ్‌గారు.... నల్లగా, తెల్లని నెరిసిపోయిన నెత్తితో పిన్నీ ప్రక్కన వెక్కిరించినట్లుగా వుండేవారు.

ఆమె దివినుండి దిగి వచ్చిన దేవతలా వుండేది. ఆ పూలతోటలో సాయంత్రాలు ఏస్వెట్టరో, మఫ్లరో అల్లుతూ వుండేది. పూలమాల అల్లేప్పుడు ఆమె చేతివ్రేళ్ళు వీణను మీటుతున్నట్లు సుకుమారంగా కదిలేవి.

పిన్నీ నవ్వితే సొట్టలు పడేబుగ్గలు మరీ మరీ చూడాలనిపించేది. ఆమె మెడలో బంగారు గొలుసు ఆమె వంటిరంగులో కలిసిపోయేది.

జారుముడి వేసుకుని పూలుపెట్టుకుని ఆ తోటలో జోసఫ్‌గారితో మాట్లాడే పిన్నినీ చూస్తూ అలాగే నిలబడిపోయేదాన్ని. ముఖ్యంగా ఆమెత్రాగే ఫిల్టర్ కాఫీ నాకు చాలా చాలా ఇష్టం.

లీలతోపాటు నాకూ హార్లిక్సు ఇచ్చేది, నేను పేచీపెడితే నవ్వుతూ కాఫీ ఇచ్చేది. లీలతో పాటు నన్నూ దగ్గరకుతీసుకునేది అప్యాయంగా. వాళ్ళింట్లో స్వీట్లూ, హాట్లూ తింటున్నాని తెలుస్తే మతం, కులం మంట కలిపానని నన్నుఇంట్లోవాళ్ళు చితకబాత్తారని

చెప్పేదాన్నికాదు!

ఆ పేటలో వాళ్ళు పిన్నీని పేరంటానికి పిలిచేవాళ్ళు. చిన్న బొట్టుపెట్టుకుని -కంచిపట్టుచీర కట్టుకుని - ఏ నగలూ ధరించని ఆమె ఆ పేరంటాళ్ళలో ఓ ప్రత్యేకత!

ఆమె వెళ్ళిపోగానే ఆమె మీద చాడీలు చెప్పుకునేవారు, ఆమె పంపేపూలూ, పళ్లూ ఇరుగూ పొరుగూ తీసుకునేవారు, అవి మాత్రం ఏ మతానికీ,కులానికీ అడ్డువచ్చేవి కావు.

మానాన్న గారు పోవటం, అన్నయ్య ఉద్యోగరీత్యా విజయవాడ రావటం జరిగింది. లీలకు పెళ్లయిందనీ, జోసఫ్‌గారు పోయారనీ, పిన్నీని లీలావాళ్ళు తీసుకెళ్ళిపోయారని తెలిసింది. అంతే! ఆ తరువాత పిన్నీ ఇప్పుడే ఈ విధంగా కలవటం!

విజయవాడ నుండి రాగానే కాస్త ఇల్లుసర్ది టిఫిన్ హాట్ పేక్‌లో వుంచి పిన్నినీ తీసుకురావటానికి బయలుదేరాను.

గేటు తీసుకుని లోపల వెళ్ళా. ఇంటి గలవారమ్మాయి ఔట్ హౌస్‌లో కెళ్ళే నన్ను చూసి - నన్ను వాళ్ళ తల్లి దగ్గరకు తీసుకెళ్ళింది.

నమస్తే చెప్పి కూర్చున్నా. వాళ్ళు చాలా విషాదంగా వున్నారు. ఆపిల్ల మేరీ ఓ లెటర్, ఒక కాయితాల బొత్తము నాకిచ్చి ముఖానికి చేతులడ్డంపెట్టుకుని ఏడుస్తూ చెప్పింది. "ఆంటీ పోయారు ,అక్కా?"

నేను మ్రాన్పడిపోయాను, "పిన్నా? ఎప్పుడూ? అని అడిగాలనుకున్నాను. అడగలేదు. ఆ అమ్మాయే చెప్పింది. "మొన్న ప్రొద్దున లేవలేదు ఎప్పుడుపోయారో? ఆమె ఎనీమియా పేషంటని తెలుసు. ఇలా సడన్‌గా పోతారని అనుకోలేదక్కా. ఆంటీ పెట్టెలో ఈ కవరూ ఈ కాయితాలపొత్తమూ దొరికాయి. అడ్రస్సులు మాత్రం ఎవరివీ లేవు తెలపటాకి. ఆమె ఓసారి తనూ క్రిష్టియననే చెప్పింది"

ఏమి వింటున్నానో, ఇలా ఎందుకు జరిగిందో ఆలోచించలేకుండా వున్నాను. కవరు విప్పి చూశాను అదినాకే!

పద్మా, నీవు నన్ను తీసుకెళటానికి వస్తావని తెలుసు! నిన్ను చూసి నాకో పెన్నిధి దొరికినంత సంబరపడ్డాను.

పద్మా! నీకు గుర్తుందో లేదో లీలా వాళ్ళ తండ్రి.... అంటే... నాభర్త... విశాఖ హార్బర్‌లో పనిచేసేవాడు. విపరీతమైన తాగుడూ, జూదం ఆయన అలవాట్లు.

లీల పుట్టినప్పుడు ఆకలికి పాలుచాలక చాలా ఏడ్చేది. నాకు సరైన ఆహారం వుంటేగా. గంజిత్రాగించమని ప్రక్కనుండే సిలారు తాత చెప్పేవారు. నన్నా తాత కన్న బిడ్డలా చూసేవాడు.

తండ్రి లీల ఏడుపుచూసి చీదరించుకునేవాడు. నేను తినకున్నా ఫరవాలేదు తనదేదైనా తక్కువైతే మాత్రం నన్ను చావబాదేవాడు. అతని తాగుడు ఫలితం ఓ కళాసీతోపోట్లాడి హత్యచేయబడ్డాడు.

మా బ్రతుకులు మరీ బజారున పడ్డాయ్. నన్నా పరిస్థితులలో కలెక్టర్ గారైన ఈ జోసఫ్‌గారి వద్ద వంటకు కుదిర్చాడు సిలారు తాత. ఆ బంగళా వెనుక చిన్నగదిలో మేముండే వాళ్ళం.

ఓరోజు తాతకు విపరీతమైన జ్వరంవచ్చింది. తాతను చూడటానికి వచ్చిన జోసఫ్‌గారు లీలను చూసి దగ్గరకు తీసుకున్నారు. ఆనాటి నుండి తీరుబడి సమయాలలో లీలతోటిదే ఆయన ప్రపంచం.

ఆయన మంచితనం సచ్ఛీలత ఏ మనిషిని ఆకట్టుకోవూ? భార్యపోయి ఇరవై ఏళ్ళయినా మళ్ళీ పెళ్ళిమాట తలపెట్టలేదు. పిల్లలూ లేరు. అప్పుడప్పుడూ ఆయన చెల్లెలి కొడుకులు వస్తూపోతుండేవారు. అంతే ఆయన జీవితం.

వున్నట్లుండి జోసఫ్‌గారు రిటైర్డ్అయి ఆయన స్వగ్రామం గుంటూరు వెళ్ళిపోతున్నారని తెల్సింది.

రాత్రి భోజనంచేసి విశ్రాంతిగా కూర్చున్న జోసఫ్‌గారు లీలను

## వాగుడు కాయ




'హల్ చల్' అనే చిత్రంలో అజయ్ దేవ్‌గన్ - కాజల్ జంటగా నటిస్తున్నారు.

ఈ ఒక్క సినిమాతోనే యమ బోర్ అయిపోయాట్ట. 'మళ్లీ కాజల్‌తో నటించమని మరో నిర్మాత ఎవరైనా అడిగితే నా పారితోషికాన్ని బాగా పెంచేస్తాను' అంటున్నాడు అజయ్!

ఎందుకంటే షాట్‌కీ షాట్‌కీ గ్యాప్‌లో కాజల్ వాగుడు భరించలేనిదిగా వుంటుందట. బడబడా తెగ వాగేస్తూ వుంటుందట!

మరి ఆ వాగుడు భరించడానికి రెమ్యునరేషన్ పెంచాల్సిందేగా అంటున్నాడు పాపం అజయ్! అంతకన్నా ఏంచేయగలడు.

- మౌర్య.




'అమృత్ కిరణ్' కార్టూన్స్ పోటీలో కన్సొలేషన్ బహుమతి పొందిన కార్టూన్



## రోజా అసలు పేరు శ్రీలత

ప్రేమ తపస్సులో డీగ్లామర్ పాత్ర వేసి, సీతారత్నం గారి అబ్బాయిలో గ్లామర్ పెంచుకున్న రోజా హీరో(యిన్)గా ఎదగడానికి సమరం చిత్రం తీసి చేతులు కాల్చుకుంది!

సెల్వమణితో ఎఫయిర్ ఉందనీ, అతని పెళ్ళాడుతుందనీ ఇండస్ట్రీలో చెవులు కొరుక్కుంటున్నా తను మాత్రం మరో నాలుగైదు సంవత్సరాల వరకు పెళ్ళి చేసుకోనంటోంది. సెల్వమణితో ఎఫయిర్ కూడా లేదంటుంది.

ఉజ్వల

పిలిపించుకున్నారు. దాని ముద్దు మాటలు వింటూ దానితో మాట్లాడుతున్నారు.

ఎందుకో ఆయన వెళ్ళిపోతారంటే మళ్ళీ మాకెవరు దిక్కు అని నాకు చెప్పలేనంత ఆందోళనగా వుంది.

"బాబుగారూ మీరు వెళ్ళిపోతారట కదా?"

తలుపుచాటు నుండి నేనలా మాట్లాడటంవిని తలెత్తి చూశారు.

"అవును లీలను వదిలివెళ్ళటానికి నాకూ బాధగానేవుంది."

కొంచం నిశ్శబ్దం తరువాత ఆయనే అన్నారు: "మరి మీరు నాతోటి వస్తారా?"

ఆయన పాదాలకి అంటుకుపోయాను ఏదో తెలీని ఉద్విగ్నతతో.

"అలివేలూ, ఈ చివరి రోజుల్లో నాకు తోడుగా వుండగలవా?"

ఆయన పాదాలను తాకి నా అంగీకారం తెలిపాను.

అలా నా జీవన గతి మారిపోయింది. నా సర్వస్వమూ ఆయనే! నా మతం- ఆయన మతం -సర్వమానవ మతం.!

లీలంటే ఆయనకు ఎంత ప్రేమో నీకు తెలుసు. అది ఆడింది ఆటగా పాడింది పాటగా వుండేది. డాడీ నాకది కావాలి, ఇది కావాలని గారాలుపోయి కొనిపించుకునేది. అది అడిగిందే చాలన్నట్లుగా చూసేవారాయన.

దానిపెళ్లి కూడా ఆ విధంగానే అయ్యింది. తన చెల్లెలు కొడుకు అనీల్ కిచ్చి చేయాలనుకున్నారు. [illegible] లీల మూర్తి అనే అబ్బాయిని [illegible].

లీల [illegible] అని ఆయన [illegible] దాగివుంది. అందుకే మూర్తికిచ్చి చేశారు. మూర్తి చాలా యోగ్యుడు. ఎమ్‌టెక్ చేసిన పిల్లాడు.

ఏ మభ్యంతరం!

కొద్ది రోజుల్లో జోసఫ్ గారు పోవటం మళ్ళీ నా జీవితంలో ఓ మలుపు! ఆయన జ్ఞాపకంతో పొద్దు పుచ్చాలనుకున్నా. లీలలో చాలా మార్పు వచ్చింది. ఆయన తరపు బంధువులెవరొచ్చినా చిరచిరలాడేది.

ముఖ్యంగా అనీల్ రావటం లీలకు గిట్టేది కాదు.

"అనీల్ మనింటికి రావటం నా కిష్టం లేదమ్మా" అనేది.

డాడీ, డాడీ అని గారాలుపోయే లీల ఆయన చుట్టాల్ని చిన్నచూపు చూడటం నాకు చాలా బాధగా వుండేది.

నాకు జబ్బుచేసింది. ఆ వంకతో నన్ను వాళ్ళవెంట ఖడ్గపూర్ తీసుకెళ్ళారు బలవంతంగా. లీల వట్టిమనిషి కాదు. పోన్లే లీలకు చేదోడు వాదోడుగా వుండొచ్చని నచ్చచెప్పుకున్నా. జోసఫ్‌గారూ, ఆఇల్లూ.. తీయని.. చెరగని ముద్రలు!

లీలనిండు చూలాలు. వంటచేసి తీరుబడిగా కూర్చున్న నాదగ్గరకొచ్చి అడిగింది "అమ్మా, మనింటి కాయితాలు డాడీ ఎక్కడ పెట్టారు?"

" నా దగ్గరే అక్కడే సేఫ్‌లో వున్నాయ్."

"ఆ యిల్లు అనీల్ వాళ్ళకు చెందటానికి అవకాశాలున్నాయ్ అంటున్నారు".

"ఎవరూ, మూర్తా?"

"ఉహు, మా అత్తగారు! ఆవిడ చాలా తెలివైంది!"


ఆమె అప్పుడప్పుడు వస్తూపోతూ వుంటుంది. ఆవిడ మాటకారితనం తనకు తెలుసు. అంతమాత్రాన తెలివైయ్యిందంటే నవ్వొచ్చింది.

మళ్ళీ మరోరోజు ఆ ఇల్లు గురించి తన భయాన్ని వ్యక్తం చేసింది. నేను నవ్వి " ఆ ఇల్లు నాపేరట వుంది కదటే" అన్నా.

" నీపేర వుండటం కంటే నాపేరట వుండటం మంచిదమ్మా"

లీల పురిటికంటే ముందే లీలపేర ఆ యిల్లు రిజిస్ట్రేషన్ చేయించా. లీల అత్తగారితో ముచ్చట్లు, నన్ను వేరుగా చూడటం.. నేను పోనీలే చిన్నపిల్ల అని సరిపెట్టుకున్నా!

మనవడు పుట్టిన సంభ్రమంలో శారీరక, మానసిక బాధల్ని మర్చిపోయా.




'అమృత్ కిరణ్' కార్టూన్స్ పోటీలో కన్సోలేషన్ బహుమతి పొందిన కార్టూన్

లీల అత్తగారు బాలింత దగ్గర కూర్చుని లేనీ పోనికబుర్లన్నీ చెపుతుండేది. లీల ఆసక్తితో వింటుండేది. లీలకు భోజనం వడ్డిస్తున్న నన్నుద్దేశించి ఆమె అడిగారు "పాత చింతకాయ పచ్చడి లేదా ఇంట్లో? అదుంటే దానికి కాస్తనోరు రుచిగావుండేది".

"లేదండీ నేనెప్పుడూ పెట్టలేదది."

"అదేంటీ? పెట్టకపోతే మాత్రం? కాస్త ఇరుగు పొరుగునైనా అడిగీ జాగ్రత్త చేయకూడదా? డెలివరీ అయ్యాక పనికొచ్చేది."

నేను మౌనంగా వూరుకున్నాను. లీల జవాబుగా అంది. "అమ్మకవేవీ తెలియవు అత్తయ్యా !అన్నీ మీరే చూడాలిక."

నా మనస్సులో ముల్లుగుచ్చుకున్నట్లయింది!

లీలకు తెలియదా పాత చింతకాయ రోజులు పోయాయనీ. బాలింతకు పాలుపడే ఆహారం ఇవ్వాలనీ .

చిన్నాడికి స్నానంచేయించి పౌడర్ అద్ది జుబ్బావేస్తున్నాను.

మూర్తి వచ్చి వాణ్ణి సుతారంగా తాకి "అచ్చం జోసఫ్ అంకుల్ గారే - రంగు మీది!" అన్నాడు.

నేను నవ్వుతూ వణ్ణి మూర్తి కందించాను.

లీల పడన్‌గా అంది "ఆయన పోలిక లెందుకొస్తాయ్! మానాన్న గారి పోలిక రావాలి కానీ..."

నేను దిగ్భ్రమచెందాను. నా గుండెల్లో చాకుదింపినట్లయ్యింది. మూర్తి భాబుని వుయ్యాల్లో పడుకోబెట్టి వెళ్ళిపోయాడు, నేను స్థాణువులా అలాక్కూర్చుండి పోయాను.

లీల ముఖం చూడాలంటేనే అసహ్యంగా వుంది. బాబుపుట్టిన సంతోషంలో.. జోసఫ్‌గారిని మర్చిపోతూ లేని శక్తిని కూడదీసుకుంటున్నాను.

కానీ ఇప్పుడా శక్తి హరించుకుపోయింది. ఎంత పొరపాటు చేశాను. యిల్లు లీలపేరట వ్రాసి! ఏ అనాధాశ్రయాలకో వ్రాస్తే నాకు తృప్తిగా వుండేది.

ఆ రాత్రి నాకు విపరీతంగా జ్వరం వచ్చింది. లీల సనులూ, వంటా అత్తగారే చేసుకుంది. ఆరోజే మూర్తిని పిలిచి చెప్పాను. నేను గుంటూరు వెళ్ళాలనుకుంటున్నానని.

మూర్తి సిగ్గుగా నా ముఖం వంక చూడలేక పోవటం నాకు జాలేసింది.

"బాలింతనని కూడా లేకుండా వెళతానటం ఏమీబాగో లేదమ్మా" అంది లీల.

ఎప్పుడూ తనగురించే కానీ 'అమ్మా ఇంత నీరసంగా వున్నావ్ ఎట్లా వెళతావమ్మా?' అని అన్లేదు.

"నీ వక్కడ వంటరిగావుంటే ఏమనుకుంటారు?"

"ఎవరో ఏమో అనుకుంటారని నేనెప్పుడూ అనుకోలేదమ్మా. అలా అనుకునేదాన్నయితే మన మీనాడు ఈ స్థితిలో వుండే వాళ్ళం కాదు."

ఆమాట లీలకు చెంపదెబ్బ కొట్టినట్లయ్యింది. అక్కణ్ణుంచి వెళ్ళిపోయింది.

నా ప్రయాణం గుంటూరు వరకనే వాళ్ళకు తెలుసు. మొదలు నేనూ అలాగే అనుకున్నాను. దార్లో నా అభిప్రాయాన్ని మార్చుకున్నాను. అది ఇప్పుడు నా ఇల్లు కాదు. రక్తసంబంధం గొప్పదంటారు అది ఎంతవరకు నిజం?

హైదరాబాద్ వచ్చి అజ్ఞాతంగా బ్రతకాలనుకున్నాను. పెన్షన్ తీసుకుంటే నావునికి తెలుస్తుంది. ఈ చర్చిలో వున్న నన్ను వీళ్ళు ఆదరించారు. ప్రతి ఫలంగా వీరికి నేను వంటచేసేదాన్ని.

లీల దృష్టిలో చెడిపోయినదాన్ని. అయితే ఆ వయస్సులో నేనేమి ఆశించి ఆయనకు చేరువయ్యాను?

సిలారు తాతా, జోసఫ్‌గారూ.. నువ్వూ నాకు ఆత్మీయులు. అందుకే నీకు నా కథంతా వ్రాసాను.

పద్మా, నువ్వు పదికాలాల పాటు చల్లగా వుండు తల్లీ.

-- నీ పిన్నీ

చదవటం పూర్తిచేసి చెంపలపై కారే కన్నీళ్ళను తుడుచుకుంటూ ఈజీ చైర్‌లో వెనక్కివాలి- కళ్ళుమూసుకున్నా. ప్రక్కపోర్షన్ నుండి మంద్రస్థాయిలో రేడియో పాట వినిపిస్తోంది... ఈ జీవన తరంగాలలో ఆదేవుని చదరంగంలో...★

## తల్లి వేషాలు




తిరిగి చిత్రరంగ ప్రవేశం చేసిన రీనారాయ్‌కి 'హీరోయిన్' వేషాలు ఆశించినంతగా దొరకలేదనే చెప్పాలి.

ఎంతోమంది యువతారలు పోటీ పడ్తోన్న ఈ రోజుల్లో 'రీనారాయ్' లాంటి ఒకప్పటి 'హీరోయిన్'కి ఇప్పుడు కూడా 'కుర్ర వేషాలు' ఎక్కడ దొరుకుతాయి?

అందుకే కాబోలు - 'మదర్ ఇండియా'లో నర్గీస్ పాత్రలాంటి మంచి పవర్‌ఫుల్‌వైతే ధర్మేంద్రకి తల్లిగా అయినా నటించడానికి నేను సిద్ధమే' అంటోంది రీనారాయ్! తెరపై కనిపించాలంటే ఏదో ఒకటి తప్పదు మరి!

- మౌర్య.




అమృత్ కిరణ్' కార్టూన్ల పోటీలో కన్సోలేషన్ బహుమతి పొందిన కార్టూన్